REGD No. H 18 విడిప్రతి 0-25 పై. 19-8-66 శుక్రవారం

జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 33

## ఏమిటో! ఈ వదంతులు

### మొరార్జీ, కామరాజ్‌లకు మంత్రిపదవులు!

ప్రధాని శ్రీమతి ఇందిర కేంద్రమంత్రివర్గంలో కొన్ని ప్రధానమైన మార్పులు చేయబోతున్నట్లు బలమైన వదంతులు వినబడుతున్నాయి. తన మంత్రివర్గంలో శక్తివంతులైన రెండవవ్యక్తి అవసరం ఆమెకు యిప్పుడు బాగా అర్థమయిందని అంటున్నారు. మంత్రివర్గంలో చేరవలసిందిగా శ్రీ మొరార్జీదేశాయిగారిని కోరారనికూడా తెలుస్తున్నది.

—కొరవ 6 వ పేజీలో

### జరగని ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ ఎన్నిక

# ఎన్నిక ఆగినా ఎవరిబలమెంతో తేలింది

# దాచాలనుకున్నా దాగని సయోధ్యుల బలహీనత!

## రంగం ఢిల్లీకిమారింది-మళ్లీఎన్నిక జరగకపోవచ్చు-బలాబలాలు తెల్సుకున్న కామరాజ్ ముఖ్యమంత్రియుణ్ణే సూచించవచ్చునట!

(మా హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి వార్తావళి)

ఒక కవిగారన్నట్లు- 'వేయని తలుపు తట్టవలసివచ్చినట్లు'గా జరగని ఎలక్షన్ కమిటీ ఎన్నిక తతంగంగూర్చి వ్రాయవల్సి వస్తున్నది. అయితే కామరాజ్ గారిచ్చినసలహామేరకు ఎన్నికజరగకుండా నిల్చిపోయినంతమాత్రాన విశేషాలేమీ లేవనికాదు; నిజానికి చెప్పుకోతగిన విశేషాలు బోలెడన్ని వుండనేవున్నాయి.

ఎన్నిక ఆగిపోయినా ఎవరి బలాబలాలెంతెంతో ఒకవిధంగా స్పష్టంగాకపోలేదు. ఇన్నాళ్లు సయోధ్యనాయకులు రాజీ ప్రతిపాదన ఎందుకు చేస్తుండినారో యిప్పుడు బుజువుగాకతప్పలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే ముఖ్యమంత్రి వర్గీయులబలం తెలవనేతెల్సింది; ఎంతగా దాచాలనుకున్నా దాగని సయోధ్య బృందంవారి బలహీనత బయటపడకనేపడింది. ఇంకేంకావాలి?

బుధవారానికల్లా ఆంధ్ర రాజధాని నగరం హైదరాబాదు కార్లరాకపోకలతో కల్లోలితంగా తయారైంది. ఆంధ్ర కాంగ్రెసు ఎన్నికల సంఘంలోని 11వ స్థానానికి గురువారం జరగాల్సిన ఎన్నికగురించి కామరాజుగారు తన నిర్ణయం- ఎన్నికను వాయిదా వేయవల్సిందిగా-టెలిప్రింటర్ ద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియజేశారట. స్వయంగా టెలిఫోనులో దొరకలేదట.

బుధవారం రావల్సిన కామరాజుగారు ఢిల్లీ విమానం చెడిపోయినందున గురువారం వచ్చారు. విమానాశ్రయంలో ఆయనను ఆంధ్రనాయకులు కల్సుకోవడం జరిగిందికూడా. ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డిగారలు కామరాజ్‌తో ప్రత్యేకంగా కొద్దిసేపు సంభాషించారు. ముఖ్యమంత్రి కామరాజుగారిని కల్సుకొనేందుకు విమానాశ్రయానికి వెళ్ళేముందుగా గోపాలరెడ్డిగారిని కల్సుకొని మాట్లాడారనికూడా



ముఖ్యమంత్రికి అండగా గట్టిగా నిలబడివుండిన ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షులు

తెలుస్తుంది. సంజీవయ్యగారుకూడా కామరాజుగారితో మాట్లాడారు కాని, యితర సయోధ్య నాయకులు- రమురామయ్య, వి. సి., పట్టాభిరామరావు ప్రభృతులు విమానాశ్రయానికైతే వచ్చారు, అయితే కామరాజ్‌గారి సంభాషణల్లో పాల్గొన్నట్లు లేదు.

ఈ సంభాషణలుకాగానే వెంటనే ముఖ్యమంత్రి, శ్రీ తిమ్మారెడ్డిగారలు ప్రదేశ్ కమిటీ సమావేశానికి వెళ్లారు. శ్రీ వి. సి. ప్రభృతులు కొంచెం ఆలస్యంగా చేరుకోగలిగారు.

కామరాజుగారి వాయిదాసలహా బుధవారానికే హైదరాబాద్‌నగరమంతా ప్రాకి



బలముండీ, కామరాజ్ సలహామేరకు ఎన్నికను వాయిదా వేసిన ముఖ్యమంత్రి

పోయి ఎనలేని వుత్సుకతను రేపింది. దీనితో అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులైన కామరాజుగారు ఎవరిమనిషో తేలిపోయిందని సయోధ్యవర్గీయులలో దీమావలుకులు కూడా వినబడ్డాయి. అసలు తొలుత ఎలక్షన్ వాయిదావేసే ఆలోచన కామరాజుగారిలో లేదట! కాని సంజీవరెడ్డి అతుల్యఘోష్ ప్రభృతులద్వారా తెల్సిన పొత్తిడి దృష్ట్యా కామరాజు ఆ నిర్ణయం తీసుకోవడం జరిగిందంటారు.

బుధవారంరాత్రిముఖ్యమంత్రి క్యాంపులో తనవర్గీయుల సమావేశంజరిగింది ఆ సమావేశంలో సాగిన ప్రారంభచర్చల సరళిని బట్టిచూస్తే ఎన్నిక వాయిదావేసే వుద్దేశ్యం వారిలో అంతగా కనపడలేదట. తర్వాత తర్వాత చర్చల్లో ముఖ్యమంత్రి సూచించే అభ్యర్థిని సంజీవరెడ్డి ఒప్పుకుంటున్నట్లు కామరాజుగారు చెప్పడం జరిగింది గనుక ఆమేరకు పోక తీర్మానాన్ని ఆమోదింపచేయడం బాగుండవచ్చునని కొందరు సూచించడంతో అతిర్మాన నిర్ణయంతీసుకోబడిందంటారు.

కామరాజుగారు ఎన్నికను వాయిదా వేయమని సలహాయిచ్చినందుకు సయోధ్య వర్గీయులలో సంబరం కనపడడం ఆశ్చర్య

—కొరవ 6 వ పేజీలో



అసలు ఆంధ్రరాజధానికే రాలేదు



రాజధానిలోవుండీ రాలేదు

★ సమావేశంలో ఈలలు-చప్పట్లు

★ సయోధ్యవర్గీయుల వాకౌట్లు

★ రాజీప్రతిపాదన ఎందుకుచేస్తూ వచ్చారో బుజువైపోయింది!





వాకౌట్ చేసినవారికి నేతృత్వం వహించిన సయోధ్య నాయకులు

"స్వతంత్రపార్టీ రాజకీయ పాఠశాల"

16-9-66 తేది నుండి, 22-9 66 తేది వరకు నెల్లూరులో ఆచార్య రంగా - ఆచార్య రత్నస్వామి - డాక్టరు హండే - శ్రీ పి. రాజగోపాలనాయుడు - శ్రీ పి. కోటేశ్వరరావు - శ్రీ ఆర్. ఆర్. నిప్పాణి - శ్రీ సుంకర సత్యనారాయణ - శ్రీ జి. హనుమంతరావు - శ్రీ యన్. విజయరాజకుమార్ - శ్రీ కె రోశయ్యగుప్త. శ్రీ ఎం రామమూర్తి మున్నగువారు

**బోధనాచార్యులుగా వస్తున్నారు.**

18 సం॥లకు మించి, 30 సం॥లలోపు వయస్సుగల నెల్లూరుజిల్లా విద్యార్థులకు మాత్రమే ప్రవేశము గలదు 1 9-66 తేది లోపు చేరు దరఖాస్తులు మాత్రమే అంగీకరించబడును.

వివరములు కావలసినవారు శ్రీ ధనెంకుల నరసింహం, కార్యదర్శి, నెల్లూరుజిల్లా స్వతంత్రపార్టి, నెల్లూరు-2. సంప్రదించవలెను.

—ఆహ్వాన సంఘము.

